ప్రజాజ్యోతి
సోమవారం 11 మే 2026
10 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మున్నూరు కాపులపై కుట్రలు లో భాగమే బండి సంజయ్ కుమారునిపై కేసు.



06

# బర బార్ నిబంధనలు బేఖాతరు

- బొద్దింకలు పారిన... ఫుడ్ పాయిజన్ అయినా పట్టించుకోం...
- అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్న బార్, రెస్టారెంట్లు
- వ్యాపారం సన్నగిల్లితే ఎమ్మార్పీ... లేకుంటే అధిక ధరలు...
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బార్ షాపుల యజమానులు
- చోద్యం చూస్తున్న అధికారులు






రెస్టారెంట్, దాబాల ఆహారం అంటే లొట్టలేసుకుంటూ తినేస్తుంటాం. కానీ ఆ వంటలు నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారయ్యాయా..? లేక నాసిరకం వస్తువులతో చేశారా..? అనే విషయాన్ని చాలా మంది పట్టించుకోరు. వినియోగదారులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాల్సిన హోటల్ యజమానులు కొందరు మాత్రం డబ్బే ధ్యేయంగా నాసిరకం వంట నూనెలు, పుచ్చిపోయిన కూరగాయలతో ఆహారం తయారు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార నాణ్యత, హోటళ్ల పరిశుభ్రతపై తరచూ తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో కొందరు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. హుజురాబాద్ పట్టణానికి మండలంలోని పలు గ్రామాలతో పాటు సైదాపూర్, శంకరపట్నం, భీమదేవరపల్లి, కమలాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం నిత్యం వస్తుంటారు. ఆకలి తీర్చుకోవడానికి కొందరు హోటళ్లను ఆశ్రయిస్తే, మరికొందరు ప్రత్యేకంగా రెస్టారెంట్ భోజనం కోసం వస్తుంటారు. ప్రజల ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు నిర్వాహకులు అపరిశుభ్రమైన ఆహారం అందిస్తూ అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

# బర బార్ నిబంధనలు బేఖాతరు







- **బొద్దింకలు పారిన... ఫుడ్ పాయిజన్ అయినా పట్టించుకోం...**
- **అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్న బార్, రెస్టారెంట్లు**
- **వ్యాపారం సన్నగిల్లితే ఎమ్మార్పీ... లేకుంటే అధిక ధరలు...**
- **ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బార్ షాపుల యజమానులు**
- **చోద్యం చూస్తున్న అధికారులు**

**హుజురాబాద్, మే 10, ప్రజా జ్యోతి :**

రెస్టారెంట్, దాబాల ఆహారం అంటే లొట్టలేసుకుంటూ తినేస్తుంటాం. కానీ ఆ వంటలు నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారయ్యాయా..? లేక నాసిరకం వస్తువులతో చేశారా..? అనే విషయాన్ని చాలా మంది పట్టించుకోరు. వినియోగదారులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాల్సిన హోటల్ యజమానులు కొందరు మాత్రం డబ్బే ధ్యేయంగా నాసిరకం వంట నూనెలు, పుచ్చిపోయిన కూరగాయలతో ఆహారం తయారు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార నాణ్యత, హోటళ్ల పరిశుభ్రతపై తరచూ తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో కొందరు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. హుజురాబాద్ పట్టణానికి మండలంలోని పలు గ్రామాలతో పాటు సైదాపూర్, శంకరపట్నం, భీమదేవరపల్లి, కమలాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం నిత్యం వస్తుంటారు. ఆకలి తీర్చుకోవడానికి కొందరు హోటళ్లను ఆశ్రయిస్తే, మరి కొందరు ప్రత్యేకంగా రెస్టారెంట్ భోజనం కోసం వస్తుంటారు. ప్రజల ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు నిర్వాహకులు అపరిశుభ్రమైన ఆహారం అందిస్తూ అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**మసక వెలుతురులో... మాయ**

బార్ అండ్ రెస్టారెంట్లలో ఎక్కువగా మసకబారిన లైటింగ్ ఏర్పాటు చేస్తుంటారు. అదే వెలుతురులో వినియోగదారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత స్పష్టంగా కనిపించకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలో ఉన్న రెండు బార్ అండ్ రెస్టారెంట్లు, ఒక ఎలైట్ బార్‌లోనూ నిబంధనలు పూర్తిగా అమలు కావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్న నిర్వాహకులు, నాణ్యమైన ఆహారం అందించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**బొద్దింకలు పారినా... పట్టించుకోం...**

ఇటీవల కొంతమంది యువకులు పట్టణంలోని ఓ బార్‌కు వెళ్లి మద్యం తో పాటు ఆహార పదార్థాలు ఆర్డర్ చేశారు. తింటుండగా ఆహారంపై బొద్దింకలు సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో బార్ నిర్వాహకుడిని ప్రశ్నించగా, క్షమాపణ చెప్పాల్సిందిపోయి మద్యం మత్తులో ఉన్న యువకులతోనే వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. “మా బార్... మా ఇష్టం... నచ్చితే రండి, లేకుంటే వెళ్లండి” అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఆ బార్లలో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు గానీ, యజమానులు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

**వ్యాపారం తగ్గితే ఎమ్మార్పీ...**
**లేకుంటే అదనపు ధరలు...**

బార్, రెస్టారెంట్ నిర్వాహకుల వ్యవహారశైలి కూడా విచిత్రంగానే ఉందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వ్యాపారం మందగిస్తే “ఎంఆర్పీకే మద్యం” అంటూ బోర్డులు పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తున్నారని, రద్దీ పెరిగిన వెంటనే మళ్లీ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విమర్శిస్తున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు...**

బార్, రెస్టారెంట్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని ఓ ఎలైట్ బార్, మరో బార్‌లో ఆహార పదార్థాలపై బొద్దింకలు సంచరిస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోయిందని స్థానికులు చెబుతున్నారు. అధిక ధరలకు మద్యం, ఆహార పదార్థాలు విక్రయిస్తున్న కొందరు నిర్వాహకులు పరిశుభ్రతపై కనీస శ్రద్ధ చూపడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న బార్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# నిజాయితీకి ప్రతిరూపం జువ్వాడి రత్నాకర్‌రావు

- నిజాయితీకి ప్రతిరూపం జువ్వాడి రత్నాకర్‌రావు
- ఆరేళ్లైనా ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచిన మహానేత
- వర్ధంతి సందర్భంగా బుగ్గారంలో ఘన నివాళులు



**బుగ్గారం, మే 10 (ప్రజాజ్యోతి ):**
నిజాయితీ, నిరాడంబరత, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు సేవలను ప్రజలు ఆదివారం స్మరించుకున్నారు. ఆయన ఆరో వర్ధంతి సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకులు అరుదుగా ఉంటారని, అలాంటి అరుదైన ప్రజానాయకుల్లో జువ్వాడి రత్నాకర్‌రావు ఒకరని పలువురు నేతలు కొనియాడారు.

**పల్లెల్లో వెలుగులు నింపిన నేత**
మారుమూల గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు నూనె దీపాల వెలుగులో జీవిస్తున్న సమయంలో గ్రామాలకు విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న నాయకుడు రత్నాకర్‌రావు అని స్థానికులు గుర్తు చేసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, రైతాంగ సంక్షేమం పట్ల ఆయనకు ప్రత్యేక మక్కువ ఉండేదన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేయాలనే లక్ష్యంతో ఎత్తిపోతల పథకాల రూపకల్పనకు కృషి చేసి, పంట పొలాలను సస్యశ్యామలం చేసిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిపోయిందన్నారు. గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, పాఠశాలల ఏర్పాటు, ఉపాధ్యాయుల నియామకంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.

**దూపదీప నైవేద్య పథకానికి రూపశిల్పి**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో రాష్ట్రంలోని ఆలయాల్లో నిత్య పూజలు, దీపారాధనలు కొనసాగేందుకు దూపదీప నైవేద్య పథకాన్ని అమలు చేసి ఆలయ వ్యవస్థకు కొత్త ఊపిరి పోశారని నాయకులు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న చిన్న ఆలయాల్లో కూడా నిత్య పూజలు జరగాలన్నదే ఆయన లక్ష్యమని గుర్తు చేసుకున్నారు.

**నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం**
తెల్లని ధోతి, లాల్చీ, చిరునవ్వుతో సాధారణ ప్రజల్లో కలిసిపోయే స్వభావం ఆయన ప్రత్యేకతగా నిలిచిందన్నారు. పేద-ధనిక తేడా లేకుండా సహాయం చేయడం ఆయన సహజ స్వభావమని, ఎలాంటి ప్రచారం ఆశించకుండా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసేవారని పేర్కొన్నారు. రాజకీయాల్లో అవినీతి, అహంకారం, కక్ష సాధింపులకు దూరంగా ఉంటూ విలువల రాజకీయాలకు ఆయన ప్రతీకగా నిలిచారని పలువురు అభిప్రాయపడ్డారు. "జువ్వాడి అంటే నమ్మకం.. జువ్వాడి అంటే మంచితనం" అనే పేరు ప్రజల్లో ఇప్పటికీ వినిపిస్తోందన్నారు.

**రూ.1200తో ఎన్నికల్లో విజయం**
1999లో బుగ్గారం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అఖండ విజయం సాధించడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని నేతలు గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో తాను కేవలం రూ.1200 మాత్రమే ఖర్చు చేశానని ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, సర్పంచ్ నక్క రాజవ్వ-రాజయ్య, ఉపసర్పంచ్ జంగ లావణ్య-శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, రాజన్న పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, తాడెపు లింగన్న, దసర్తి పోసన్న, మాజీ ఎంపీటీసీ రామగౌడ్, దూడ లక్ష్మణ్, ఎర్రం దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**కొడిమ్యాల, మే 10,(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొడిమ్యాల, అప్పారావుపేట గ్రామాల్లోని సెర్ప్ ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత సందర్శించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. తేమ శాతం పరిశీలించడంతో పాటు టాబ్ డేటా ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ జితేందర్, తహసీల్దార్ నరేష్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఏపీఎం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ స్కూల్‌తో విద్యా హబ్‌గా కొడిమ్యాల


- సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి

**కొడిమ్యాల, మే 10:**
తెలంగాణ పబ్లిక్ స్కూల్ పథకం కింద కొడిమ్యాలలో పాఠశాల ఏర్పాటు కోసం గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కేంద్రం పబ్లిక్ స్కూల్‌కు అనుకూలంగా ఉంటుందని, దీంతో మండలం విద్యా హబ్‌గా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి కొడిమ్యాలలో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరనున్నట్లు సర్పంచ్ తెలిపారు. సమావేశంలో ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, గ్రామస్థులు బోగరవి, కొండ నాగరాజు, అంకం జనార్ధన్, కైలాసాని సత్యనారాయణ, నసిరోద్దీన్, గుర్రం ప్రవీణ్, పిడుగు అనిల్, చొక్కాల నాగార్జున్, పోచమల్లు, ఉద్యోగస్థులు కొట్టాల తిరుపతి రెడ్డి, మల్లారపు రాజయ్య, నాంపల్లి మల్లేశం, సత్యనందం తదితరులు పాల్గొన్నారు.



# మాతృదినోత్సవం శుభాకాంక్షలు.

**వేములవాడ,మే,10:-ప్రజాజ్యోతి.**



ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం రోజున అంతర్జాతీయ మాతృదినోత్సవం జరుపుకుంటున్నాము సృష్టికి మూలమైన నిస్వార్థ సేవకు మారుపేరైన అమ్మల త్యాగానికి వారి సేవలకు స్మరించుకుంటూ వారికి గౌరవం అందించే రోజు ఇది ఈరోజున అమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక బహుమతులు ఇచ్చి సంతోషపరుస్తారు నవ మాసాలు మోసి కంటికి రెప్పలాగా కాపాడే అమ్మకు కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజు అమ్మ ఆత్మీయతను ప్రేమను త్యాగాలను గుర్తించడం కుటుంబంలో అమ్మ పాత్రను గౌరవించడం దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మను సృష్టించాడు అమ్మ గొప్పతనాన్ని ఈరోజున స్మరించుకుంటున్నాం నీవు ఎంత వద్దనుకున్నా నీ జీవితాంతం తోడు వచ్చేది తల్లి ప్రేమ ఒక్కటే అమ్మ ప్రేమే జగత్తుకు వెలుగు ఆమె ఆశీర్వాదమే మన విజయానికి బలం ఆకాశాన్ని అమాంతం చేరదీరే హాయి అమ్మ ఒడి సముద్రంలో తనివి తీరా తటిచేతంతా  ఆనందం అమ్మ ఒడి మనల్ని మోచే భూమిని సుత్తి వచ్చినంత సంబరం అమ్మ స్పర్శ అగ్నిని సునాయాసంగా సల్లార్చే అణుకువ అమ్మకోపం గుండెలనిండా నింపుకున్న గాలి కడదాకా ఉండే శ్వాస అమ్మ ప్రాణం మనం ఉన్నంత కాలం మనలో ఉండే ఊపిరి  బా వోద్వేగపు పంచభూతాల ప్రతీక అమ్మ ప్రపంచంలోని అమ్మలకు గతించిన కాలంలో వర్తమాన కాలంలో భవిష్యత్ కాలంలో అమ్మలకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

# ఇందిరమ్మ ఇళ్లు తో పేదల కల సాకారం

**ఎండపల్లి, మే 10,ప్రజా జ్యోతి,**
ఇందిరమ్మ ఇళ్లు తో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ,పొనుగోటి శ్రీనివాసరావు పిఎస్ఆర్ తెలిపారు, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పాత గూడూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చెరుకూరి స్వప్న అఖిల్,,అలాగే కోనేటి అంజలి రమేష్ దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆదివారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి ఎస్ ఆర్ లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల  ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఇందిరమ్మ పథకం కింద గృహాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా పేదల సొంత ఇంటి కల నెరవేరుతోందని , పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు,పాల్గొన్నారు,



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

**ఇల్లంతకుంట మే 10(ప్రజజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లవేణి మంజుల రమేష్  కుమారుడు అభిషేక్‌మనీషా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకటరమణ రెడ్డి .   కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ   గుడిసె ఐలయ్య, , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా "మా అనాథ వృద్ధాశ్రమం"లో మాతృ దినోత్సవ వేడుకలు

- **ఇంతమంది అమ్మల ప్రేమ పొందడం ఈ జన్మకు దేవుడిచ్చిన గొప్ప వరం**
- **సర్పంచ్ మల్లు గారి పద్మ ఆశ్రమ నిర్వాహకులు నరసయ్య గౌడ్**

**గంభీరావుపేట మే 10 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం రోజున మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మా వృద్ధాశ్రమ తల్లులతో ప్రేమానురాగాల మధ్య మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సయ్య గౌడ్ లు వృద్ధాశ్రమంలోని తల్లులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా మాట్లాడుతూ. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలని తల్లి ఉంటే సర్వస్వం ఉన్నట్టేనని ప్రతి తల్లికి అవసాన దశలో ఉన్నప్పుడు అందరూ సేవ చేస్తేనే తల్లి రుణం తీర్చుకున్న వారమవుతామని తల్లికి ఎంత సేవ చేసినా రుణం తీరదని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు నరసయ్య గౌడ్ మాట్లాడుతూ. ప్రేమానురాగాలకు ప్రతిరూపం అమ్మ అమ్మ అంటే ప్రతిరూపంగా సృష్టికి మూలంగా నిలుస్తున్న అమ్మ ఆఖరి శ్వాస వరకు అంటిపెట్టుకొని ఉండాలి కానీ కన్నందుకు పెంచి ప్రేమ బంధం పేగు బంధం ప్రోగు చేసి ఆఖరి మజిలీలో అమ్మను ఒంటరిగా మిగల్చవద్దని అన్నారు. ఈ జన్మకు గొప్ప వరంగా భావిస్తున్నానని మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తల్లులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# కోరుట్లలో సామరస్యానికి చిరునామాగా చలివేంద్రం

- **తామిరే మిల్లత్ ఇదారే దీన్ దోస్త్ ఆధ్వర్యంలో ప్రారంభం**
- **వేసవి వేడిలో ప్రయాణికులకు చల్లని ఉపశమనం**

**మౌలానా ముజీబుర్ రహ్మాన్**

**కోరుట్ల, మే 10 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో మానవత్వం, సామాజిక సేవ, మత సామరస్యానికి ప్రతీకగా తామిరే మిల్లత్ ఇదారే దీన్ దోస్త్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణంలోని గోదాం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణంలో ఈ చలివేంద్రాన్ని కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్, మౌలానా కరీం లు ప్రారంభించారు.వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. చలివేంద్రం వద్ద ప్రయాణికులకు చల్లని నీరు, అందిస్తూ మానవ సేవే మహోన్నతమైన సేవ అనే భావనను ప్రతిబింబిస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, వార్డు కౌన్సిలర్ శీలం వేణుగోపాల్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రతి పండుగను, ప్రతి సామాజిక కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి నిర్వహించుకోవడం గొప్ప సంప్రదాయం అని అన్నారు. మైనారిటీ సోదరులు ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. సమాజంలో ఐక్యత, సోదరభావం




పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.మౌలానా ముజీబుర్ రహ్మాన్ మాట్లాడుతూ రంజాన్, బక్రీద్ వంటి మతపరమైన సందర్భాలకే పరిమితం కాకుండా ప్రజల అవసరాల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ మహమ్మద్ వసీం, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నయీమ్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, డాక్టర్ సలీం,రియాజ్, మౌలానా ఆబిద్, డాక్టర్ ఖారీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకుఅన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ.

**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతోనిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150మంది భక్తులకు అన్నార్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా నేడు 100మంది పేదలకు పెళ్లిరోజు సందర్భంగా అన్నదానానికి తిప్పాపూర్ వాస్తవ్యులు అక్కేపల్లి శ్రీనివాస్ దేవేంద్ర దంపతులు కుటుంబ సభ్యులు, పుట్టినరోజు సందర్భంగా ఈశ్వరగారి కాశినాథ శర్మ రాజమణి దంపతులు, పెళ్ళిరోజు సందర్భంగా ఈశ్వరగారి ప్రణవ్ శర్మ మీన దంపతులు, కీ.శే.పాడి శ్రీదేవి వర్ధంతి సందర్భంగా వీరి భర్త పాడి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులు కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానంచేశారు అన్నదానం చేయ



లనుకునే దాతలు ట్రస్ట్ నంబరు 92469 39388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**చొప్పదండి, మే 10 ( ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధి 6వ వార్డ్ పాత వెదురుగట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నివాసం ఉంటున్న కడమంచి రమేష్ (35)అనే యువకుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా సమితి సభ్యుడు తాటిపెల్లి అజిత్ చంద్ర స్పందించి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. సమితి సత్సంగ్ వ్యవహారాల ఇంచార్జ్ ఉడుత శంకరయ్య చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఈ సాయం అందించారు. మృతుని కుటుంబానికి దాత ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని ఆ ఈశ్వరుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సభ్యులు పడకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు, వ్యసనాలపై అప్రమత్తంగా ఉండాలి

- **సైదాపూర్ కానిస్టేబుల్ బొజ్జరాజు**

**సైదాపూర్, మే 10(ప్రజా జ్యోతి)**

సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామంలో ఆదివారం నాడు సైదాపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ బొజ్జరాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, యువతకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు తల్లిదండ్రుల బాధ్యతలపై కీలక సూచనలు చేశారు.

ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, గ్రామ ప్రజలు అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ (OTP)లు చెప్పకూడదని హెచ్చరించారు. ఆశ చూపే మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత మత్తు పానీయాలకు, ఇతర చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కష్టపడి చదువుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలవాలని




కోరారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల వారు తప్పుదారి పట్టే అవకాశం ఉందని, వారి స్నేహితులు మరియు అలవాట్లపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్ జంపయ్య,గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా కానిస్టేబుల్ బొజ్జరాజు తెలిపారు.

# ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు పోతున్న పట్టించుకున్న నాధుడే కరువు పైనారు..

- **ఈ రాబందు కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలె.**
- **రైతుబంధు కేసీఆర్ పాలన మల్ల రావాలె.**
- **ఎద్దేడ్చిన ఎవుసం... రైతేడ్చిన రాజ్యం బాగుపడదు**
- **రసమయి బాలకిషన్**
- **మానకొండూర్ మాజీ శాసనసభ్యులు**

**ఇల్లంతకుంట మే 10(ప్రజజ్యోతి)**



ఆదివారం రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం ముస్కాన్ పేట, గాలి పెల్లి గ్రామాలలో వడ్ల కొనుగోళ్ల కేంద్రాలను నువ్వుల కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయకపోవడంతో పాటు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోయేగ తూకం వేయకపోవడంతో పాటు లారీలు రాకపోగా రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని అన్నారు. మార్చి చివరి వారంలో వరి కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారు అని అన్నారు.

పండించిన పంట కొనుగోలు చేసే నాధుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న దుర్భర పరిస్థితులు మారాలి అని అన్నారు.

ఆరుగాలం శ్రమించి, పండించిన పంట కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో పెట్టి రైతులు నానాకష్టాలు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా ఆపత్కాలంలో కూడా సరిపడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల పండించిన ప్రతీ గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుకు చేసారు.

ధాన్యం దళారులపాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుండె.. ఇప్పుడు పంటలు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ తప్పించుకుంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పిట్టల్లా రాలుతున్నా.. ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని రైతులు పండించిన ప్రతీ గింజను ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

వడ్లను రైస్ మిల్లులు తీసుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పెడుతున్నారు. బీగ్రేడ్ పేరుతో ఎకరాకు రూ. 700 రైతులు నష్టపోతున్నారు. బస్తాకు కిలో తరుగు, అటు రైస్ మిల్లుల్లో కటింగ్స్.. ఇలా రెండు రకాలుగా రైతులను దోచుకుంటున్నారని అన్నారు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండి చేయి చూపారని అన్నారు..

ఒకవైపు బోనస్ ఎగ్గొట్టారు, మరోవైపు బీగ్రేడ్, తరుగు పేరుతో రైతులను నిలువునా దగా చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక రైతు పంట అమ్ముకోవాలంటే.. తేమ చూడ్డానికి వారం, సంచుల కోసం వారం, కాంటాకు వారం, లారీలకు వారం, మిల్లులో దించుకోడానికి వారం అవుతుందన్నారు .. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయంపై ఉన్న నిర్లక్ష్యాన్ని విడనాడాలి. యూరియాపై ఉన్న బ్యాన్ ను ఎత్తివేసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వడ్లతో పాటు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని అన్నారు. లేకపోతే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ తరఫున గ్రామ గ్రామాన ధర్నాలు చేపడతామని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహా రెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, ముడుతల వెంకటేశం, కవటం రాములు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పరేడ్ గ్రౌండ్స్ కుబయలుదేరిన వేములవాడపట్టణబీజేపీకార్యకర్తలు.

**వేములవాడ,మే,10,ప్రజాజ్యోతి**

వేములవాడపట్టణంలో బీజేపీ కార్యకర్తలు రాపెల్లి శ్రీధర్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బయలుదేరారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ నరేంద్రుడు మన ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా9377వేలకోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు బయలుదేరడం జరిగింది అన్నారు మరి రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా ఈరోజు ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమండ్లు వాసము మల్లేశం బిల్ల కృష్ణాహరి రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజము మహంకాళి శ్రీనివాస్ మనోజ్ యశ్వంత్ మెరుగు లక్ష్మణ్ బాల శేఖర్ మల్లెపు లక్ష్మణ్ పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది




# దుమాల వెంకటేశ్వర ఆలయానికి బోరు మోటర్ వితరణ...

- **మాజీ చెస్ డైరెక్టర్ కుంభాల మల్లారెడ్డి......**

**ఎల్లారెడ్డిపేట మే 10 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ చెస్ట్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి నీటి వసతి కోసం బోరు వేయించి మోటర్ ను వితరణ చేసి తన భక్తి భావాన్ని చాటుకున్నాడు .ఆలయ కమిటీ చైర్మన్ ఉల్లి బాలయ్య యాదవ్ కమిటీ సభ్యులు కలిసి ఆయనకు బోరు కావాలని అభ్యర్థించగా వెంటనే స్పందించి దాదాపు రెండు లక్షలు పెట్టించి బోరు మోటర్ విరాళంగా అందజేశారు. ఆలయ ప్రతిష్ట పూర్తయిన సందర్భంగా ఆదివారం తన అక్కమల్లవ్వ నారాయణరెడ్డి మాజీ సర్పంచి తల్లి వజ్రవ్వ ,భార్య సుమలతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శరవిందు ఉప సర్పంచ్ విశాల్ యాదవ్ మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి మాజీ సర్పంచి రజిత శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి బాలకిషన్ గౌడ్ ,శంకర్ ,సూర్యం ,కదిరి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి కమిటీ సభ్యులు మల్లారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు.



# ప్రధాని సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

**చొప్పదండి, మే 10 (ప్రజాజ్యోతి):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆదివారం చొప్పదండి పట్టణం నుండి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. దేశ అభివృద్ధి, జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ మద్దతుగా కార్యకర్తలు నినాదాలతో సభ ప్రాంగణాన్ని కిక్కిరిసేలా చేశారని స్థానిక బిజెపి నాయకులు పేర్కొన్నారు. చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు.చొప్పదండి పట్టణం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివశంకర్ ,జిల్లా బీజేవైఎం నాయకులు మంచికట్ల మల్లేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి, ఉపాధ్యక్షులు తాడూరి రామకృష్ణ,అనుకారిసాయికృష్ణ,యువమోర్చా అధ్యక్షులు గంగు సంపత్, కార్యదర్శిలు కోటగిరి ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీనివాస్,కోశాధికారి దండే మహేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి, సంతోష్ గుప్తా, శివకృష్ణ ,ఎగుర్ల అంజయ్య పాల్గొన్నారు.



# అమ్మ ప్రేమే అనంతం... మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా

**ముస్తాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి):**




ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం రోజున ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. సృష్టికి మూలమైన తల్లిని స్మరించుకుంటూ, ఆమె త్యాగం, ప్రేమ, సేవలకు గౌరవం తెలిపే ప్రత్యేక రోజు ఇది. నవమాసాలు మోసి, ప్రాణం పెట్టి పిల్లలను పెంచే అమ్మ ప్రేమకు ఈ ప్రపంచంలో సమానం లేదు. పిల్లల సంతోషమే తన ఆనందంగా భావిస్తూ జీవితాంతం కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించే తల్లి సేవలను గుర్తు చేసుకునే రోజు మాతృదినోత్సవం. ఈ సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు తమ తల్లులకు శుభాకాంక్షలు తెలుపుతూ, బహుమతులు అందించి ఆనందపరిచారు. “దేవుడు ప్రతి చోట ఉండలేక అమ్మను సృష్టించాడు” అనే మాట తల్లి గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అమ్మ ప్రేమలో స్వార్థం ఉండదు. ఆమె చూపే ఆప్యాయత, కరుణ, సహనం, త్యాగం ప్రతి మనిషి జీవితానికి బలంగా నిలుస్తాయి. అమ్మ ఒడిలో దొరికే ఆత్మీయత, భద్రత మరెక్కడా లభించవు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంత దూరం వెళ్లినా చివరివరకు మన వెంట నిలిచేది తల్లి ప్రేమ మాత్రమే. అమ్మ ఆశీర్వాదం మన విజయాలకు బాటవేస్తుంది. ప్రపంచంలోని తల్లులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు సందేశాలు ఇచ్చారు. తల్లిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



## మదర్స్ డే సందర్భంగా అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్‌కు ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, మే 10( ప్రజా జ్యోతి):**

మదర్స్ డే సందర్భంగా అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్‌ను సందర్శించిన సామాజిక కార్యకర్తలు నల్ల బాబు చింతోజు బాలయ్య ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నార్తులకు ఆకలి తీర్చడం ఎంతో గొప్ప సేవ అని, "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న" అని పేర్కొన్నారు. సమాజంలో కుర్ర సావిత్రి లాంటి మానవత్వం కలిగిన వ్యక్తులు ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఫౌండేషన్ కమిటీ సభ్యుల సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

## మాట తప్పని మడమ తిప్పని మన్నెంపల్లి సర్పంచ్ ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నం

**తిమ్మాపూర్ మే 10 ( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ మాట తప్పని మడమ తిప్పని సర్పంచ్‌గా కీర్తి గఢించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నం కర్యాక్రమం ప్రారంభించారు. ఇప్పటికే గ్రామంలో ఇటీవల ఓ ఆడబిడ్డ పెళ్లికి రూ.5,016 కన్నంగా అదించారు. తాజాగా గ్రామానికి చెందిన అలువాల లలిత కనకరాజేశం దంపతుల కూతురు అలువాల కావ్య వివాహం ఆదివారం జరిగింది. ఈ పెళ్లికి హాజరైన సునీత అనిల్‌గౌడ్ పొన్నం కానుకగా రూ.5,016 నగదు అందించారు. నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట నిలుపుకున్న తీరును గ్రామస్తులు, పెళ్లికి వచ్చిన బంధువులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సానగొండ కనకయ్య, సానగొండ సంపత్, సానగొండ నరసింహస్వామి, ఉప్పులేటి తిరుపతి, గీకురు రాములు, కొలిపాక రాజయ్య, బీనపల్లి శ్రీనివాస్, సానగొండ ఐలయ్య, కొలకని కనకయ్య, సానగోండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులపై కుట్రలు లో భాగమే బండి సంజయ్ కుమారునిపై కేసు.


**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**



ఆదివారం రోజున మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు ప్రెస్మీట్ లో మాట్లాడుచూ బండి సంజయ్ బీసీ బిడ్డ అయినందుననే అగ్రవ ర్ణాల వారు అతని ఎదుగుదలను చూసిఓర్వలేకలేనిపోనినిందలువేసికేసులుపెట్టిస్తున్నారని అన్నారు మున్నూరుకాపుల పై గత 12 సంవత్సరాలుగా అనేక కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి మూన్నురు కాపు జనాభా తక్కువ చూపెట్టడం 40 లక్షలుగా ఉన్న మున్నూరు కాపులను హీనంగా చూడటం కేంద్రంలో రాష్టంలో మంత్రి పదవి ఇవ్వక పోవడం గతంలో కాంగ్రెస్ ప్రభు త్వంలో పి సి సి అధ్యక్షులుగా మంత్రులుగా కేంద్ర మంత్రులుగా అన్ని ఉన్నత పదవులను ఇచ్చి గౌరవించినారు కానీ ప్రస్తుతం దా నికి విరుద్ధంగాఅవమానించడమే కాకుండా బడుగు బలహీన వర్గా లైన బీసీ జనాభాను తక్కువ చే సి చూపెట్టడం లో కేంద్రప్రభుత్వం బీసీ కులము కాలం పెట్టక పోవ డం ఓసీ ముస్లింలతో ఓ సీ ల ను (అగ్రవర్ణాలు ) కలుపుకొని11శాతం ఉన్నవారికి 10శాతం ఈ బి సి రిజర్వేషన్ కల్పించి బి సి డి గ్రూప్లో ఉన్న కులాలకు విద్యా ఉ ద్యోగాలలో రిజర్వేషన్లుతక్కువ చేయడం రాజకీయల లో అవకా శాలు రాకుండా అన్యాయం చే యుచున్నారు ప్రస్తుతము రాజకీయాల్లో ఎదుగు తున్న లేక లేక ఒక కేంద్రం సహా య మంత్రి పదవి ఇచ్చినందుకు ఓర్వలేకఅగ్రవర్ణాలకుట్రలభాగమే బండిసంజయ్ ను రాజకీయంగా ఎదుర్కోలేక లేని పోని అబండా లు వేసి బండి సంజయ్ కుమా రుని పై నిందలు వేసి అబండాలు వేసి అణగ దొక్క ప్రయత్నమే ఈ కేసుఅనిముక్తకంఠంతో మూన్నురు కాపులందరూ ఐక్యత తో త్రిప్పి కొట్టాలని అన్నారు 40 లక్షలు మున్నూరు కాపు ఉన్న జనాభాను 13 లక్షలుగా చూపెట్ట డం కుట్రలో భాగమే అని పుట్టాం పురుషోత్తంరావుఅన్నారు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుచూ ప్రధానమంత్రి సభ కు ఒక రోజు ముందే కేసు పెట్టడం అనేది ఇది నిజంగా కావాలని అగ్రవర్ణాల వారు ఇరికించిన కుట్రకేసు అని అందరికి అర్థమవుతుందని నిజాలు నిలకడమీద తెలుస్తాయని చట్టము తన పని తను చేసుకుంటుందని ఇది మసి పూసి మారేడు కాయ చేయడమేనని బండి సంజయ్ ఎదుగుదల ఓర్వలేకనే చేసిన పనిని కొండ దేవయ్య అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# బీసీలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వరేందుకు.

**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**






ఎన్నో త్యాగాల పునాదుల మీద ఏర్పాటు చేసుకున్న పోరాటాల పురిటి గడ్డ తెలంగాణాలో సామా జికన్యాయంఎక్కడుందిరాష్ట్రము లో ఓసీ (ఓసీముస్లింలుసహా) ల జనాభాకేవలం11.9శాతంమాత్రమే.అయినప్పటికీవారికిఈడబ్ల్యు ఎస్ కోటా కింద 10 శాతం రిజర్వేషన్ లభిస్తోంది.ఇది వారి జనాభా వాటాతోపోలిస్తే దాదాపుసమానం

దీనికి విరుద్ధంగా తెలంగాణలో బి సి డి జనాభా 20% బిసి డి రి జర్వేషన్ 7%.బీసీ యువత కుల గణనలెక్కలుసరిగ్గాచూడాలేఅణగారినవర్గాలయువత,ప్రజలుకులగణన లెక్కల్తో వాటా అడుగుతా రని గ్రహించే వాదం, భావజలం పేరుతో నేడు అనేక భావోద్వేగ కార్యక్రమాలుగ్రామగ్రామానజరు పుతున్నారు.అంతకుముందు కులగణన లెక్కలు వద్దుఅన్నారు నేడు ఆలెక్కల చర్చను లేకుండా కుట్రలు చేస్తున్నారని ముఖ్యంగా బీసీయువతగమనించాలి రిజర్వేషన్ అనే వ్యవస్థను ఉద్యోగం పొందడానికి మాత్రమే పరిమితం చేయడం సామాజిక అన్యాయమని బీసీలకు ఉద్యోగం ఒకటే సరిపోదని అధికారంలో భాగస్వామ్యం కావాలని ప్రమోషన్ లేకుండా రిజర్వేషన్లకు అర్థం లేదని ప్రమోషన్ ద్వారానే ప్రగతి లభిస్తుందని జీతం పెరుగుతుందని నిర్ణయాలు వస్తుందని విధానాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుతారని నరేందర్ అన్నారు ప్రస్తుతం ఉన్న ఆర్టికల్ 16 4a ప్రకారం బీసీలకు కూడా ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్ వర్తించేలా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు 1993లో బీసీలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర సంస్థల్లో 27% రిజర్వేషన్లు ప్రమోషన్లు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేక ఉద్యోగాల్లో రిజర్వేషన్లలో బీసీలకు అమలు చేయక నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు

## దుబ్బపల్లి హనుమాన్ దేవస్థానం అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేసిన గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు

**సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి )**



సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి గ్రామ హనుమాన్ దేవస్థానం అభివృద్ధి పనుల కోసం గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని, గ్రామాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు జూపల్లి సందీప్ రావు ను అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, మహిళలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో వృద్ధురాలు ప్రాణం పోసిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి;**

ఆపదలో ఉన్న ఓ వృద్ధురాలికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడిన ఘటన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. వైద్యుల అప్రమత్తత, సమయోచిత చర్యలతో తీవ్ర శ్వాసకోశ సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 80 ఏళ్ల వృద్ధురాలు ప్రస్తుతం కోలుకొని ఆరోగ్యంగా ఉండడం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఓ వృద్ధురాలు శనివారం తీవ్ర ఆయాసంతో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె ఊపిరితిత్తుల్లో అధికంగా నీరు చేరి మాసివ్ రైట్ సైడెడ్ ప్లూరల్ ఎఫ్యూషన్ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో డ్యూటీలో ఉన్న వైద్యుడు వెంటనే స్పందించి, పేషెంట్ మనుమడు వెన్నంపల్లికి చెందిన రవి కరబుజ ద్వారా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ దృష్టికి విషయం తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ స్పందించి, ఆసుపత్రిలో పనిచేస్తున్న పల్మనరీ మెడిసిన్ నిపుణుడు డా. కిరణ్‌ను అప్రమత్తం





చేశారు. డా. కిరణ్ తక్షణమే చికిత్స ప్రారంభించి, ఊపిరితిత్తుల్లో చేరిన నీటిని విజయవంతంగా తొలగించారు. చికిత్స అనంతరం వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడగా ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారు. ఈ సందర్భంగా సమయానికి స్పందించి సమర్థవంతంగా చికిత్స అందించిన డా. కిరణ్‌ను, అలాగే సహకారం అందించిన ఫిజీషియన్ డా. వినయ్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. తమ కుటుంబ సభ్యురాలికి ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేసిన వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి వృద్ధురాలి కుటుంబసభ్యులుహృదయపూర్వకకృతజ్ఞతలుతెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.





## నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, మే 10 : (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు రూ.500 బోనస్ వంటి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్, దుబ్బపల్లి సర్పంచ్ ఉమ్మెత్తల శోభ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ తిప్పరపు రాజయ్య, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, ఐతరాజుపల్లి సర్పంచ్ దీకొండ భూమేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం

**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**

వేములవాడలో త్వరలోనే మోడ్ర న్ ఫిష్, మార్కెట్ గంగపుత్రుల విన్నపానికి చైర్మన్ సానుకూల స్పందనవేములవాడ అభివృద్దే లక్ష్యం గంగమ్మ బ్రిడ్జి టెండర్ ప్రక్రియ పూర్తి: పుల్కం రాజు వెల్లడివేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిల ర్లను ఆదివారం పట్టణంలోని గంగపుత్ర సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. స్థానిక గంగపుత్ర సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గంగపుత్రులు తమ సామాజికవర్గం ఎదుర్కొంటున్న పలు దీర్ఘకాలిక సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పట్టణంలో మత్స్యకారులు చేపలు అమ్ముకోవడానికి సరైన వసతులు లేవని, అందువల్ల అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రత్యేక చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పట్టణ ప్రజలకు మరియు గంగపుత్రులకు ఎంతో కీలకమైన గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఎలాంటి పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ప్రస్తుతం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. తమ పాలనలో ప్రతి కుల సంఘానికి అండగా ఉంటామని, అందరి సహకారంతో వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గంగపుత్రుల సమస్యలపై స్పందిస్తూ.. చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తామన్న హామీని తప్పకుండా నెరవేర్చుతామని భరోసా ఇచ్చారు. గంగమ్మ తల్లి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. గంగపుత్రులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని, తమ ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, సిరిగిరి సంగీత శ్రీకాంత్, కోఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్ పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం తరపున సంఘం అధ్యక్షులు కూర పరిశయ్య, గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, సభ్యులు కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, దివిటి గణేష్, కూర జంపయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గంగపుత్ర సంఘ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఘన సన్మానం

- ...500 పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులకు మెమొంటోలు అందజేత
- ... హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి పదవ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అభినందించారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దపల్లి పట్టణం మరియు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థినీ, విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కృషి, పట్టుదలతో అద్భుత ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, మండల మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల విద్యాధికారి, పలు గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేములవాడ,మే,10:- ప్రజాజ్యోతి.**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన విప్..

**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రూరల్మండలంలో పర్యటన ముగించుకుని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది వేములవాడ పట్టణం భగవంతరావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు అటుగా వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు.. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలోనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. అంతేకాకుండా, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో విప్ ఆది శ్రీనివాస్ చూపిన మానవత్వం, చొరవపై స్థానికులు ప్రశంసలు కురిపించారు



## ఆకుల స్వామి వివేక్ పటేల్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే 10 ప్రజా జ్యోతి;**

రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి చికిత్స పొందుతున్న ఆకుల స్వామి వివేక్ పటేల్ ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ను ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అవసరమైన అన్ని వైద్య సేవలను కల్పించాలని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ప్రవీణ్, మారుతి , తుమ్మ శ్రీనివాస్ పటేల్ , సాయి పటేల్ తదితరులు ఉన్నారు.

## మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయండి

- మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి మే10 ప్రజా జ్యోతి;**

ఈనెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయాలని మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు మాదిగలే ఉన్నా, రాజకీయంగా, సామాజికంగా అణదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు మాదిగలను చిన్నచూపు చూస్తూ తొక్కివేస్తున్నాయని, అందుకే మాదిగలను అన్ని రంగాల్లో రాణించేలా చైతన్యం చేసేందుకు 'మాదిగ శక్తి 'ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి అసెంబ్లీలో సుమారు 50వేల మంది మాదిగలు ఉన్నారని, మాదిగలను గుర్తించే పార్టీలకు ఓటు వేస్తామని, మాదిగలను వ్యతిరేకించే పార్టీలను తరిమి కొడుతామన్నారు. మాదిగలమందరిని ఏకం చేసి, మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో వచ్చే ఆదివారం 17న ఎంబీ గార్డెన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ముఖ్య అతిథిగా హాజరైతున్నారని తెలిపారు. ఆ రోజు మాదిగ సామాజికవర్గంలో వివిధ రంగాల్లో రాణించిన ఉద్యోగులు, సామిజకవేత్తలు, విద్యార్థులను సత్కరిస్తామన్నారు. కావున మాదిగ శక్తి మహాసభకు పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య, కుక్క అశోక్, కొంకటి లింగమూర్తి, ఏఐఎఫ్‌బీ పార్టీ నాయకులు కుక్క శ్రావణ్‌కుమార్, మైస రాజేష్; ఆర్నకొండ వెంకన్న, శ్రావణ్, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్‌షిప్‌లో పారమిత విద్యార్థిని ఘనత రూ.1 లక్ష నగదు బహుమతి కైవసం

**కరీంనగర్ టౌన్,మే 10 (ప్రజాజ్యోతి )**



కాగ్నిటివ్ స్కోర్ ఏ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్‌షిప్ - తెలంగాణ 2026'లో కరీంనగర్‌కు చెందిన పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని ఎం. యువన రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల నుంచి మొత్తం 1,12,733 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. రెండు దశల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో తొలి దశలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని తుది దశకు ఎంపిక చేశారు. ఇందులో మిడిల్ స్టేజ్ విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం. యువన మొదటి స్థానం దక్కించుకుంది. హైదరాబాద్‌లోని టి హబ్ వేదికగా నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయప్రకాశ్ నారాయణ్ చేతుల మీదుగా యువనకు రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అందిస్తున్న శిక్షణకు ఈ అవార్డు నిదర్శనమని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపికృష్ణ పరాంకుశం, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము తదితరులు పాల్గొని యువనను అభినందించారు.

## రాజబాబుకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

**ఇల్లందకుంట, మే 10 (ప్రజాజ్యోతి):**

విధి నిర్వహణలో సమర్థత చాటుతూ అధికారుల ప్రశంసలు అందుకున్న బోడెల్ల రాజబాబు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. 1998లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన ఆయన, ఐదేళ్ల పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు. అనంతరం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి, బదిలీపై హుజూరాబాద్, వీణవంక ప్రాంతాల్లో పనిచేశారు. తర్వాత కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందంలో సభ్యుడిగా చేరి తన ప్రతిభను నిరూపించుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యి సేవలందిస్తున్నారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన రాజబాబుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన రాజబాబును సహచర ఉద్యోగులు, స్థానికులు అభినందించారు.



## పోచమ్మ కొలుపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మంథని, మే 10 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం సూరయ్య పల్లె గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి సహిత బొడ్డాయి స్థిర ప్రతిష్ఠ, పోచమ్మ కొలుపు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధూకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు , గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.



## 6 లక్షల విలువైన 298 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

**పెద్దపల్లి, ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి;**


నమ్మదగిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని (పీడీఎస్ రైస్) పట్టుకున్నారు. హైదరాబాద్ నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని గొండియాకు లారీలో తరలిస్తున్న సుమారు రూ.13,66,490 విలువ గల 298.10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గోపిడి రవీందర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మహాదేవ్‌తో పాటు ఈ అక్రమ రవాణాకు ఆదేశాలు ఇచ్చిన ప్రేమ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. అక్రమంగా ప్రభుత్వ పంపిణీ బియ్యం తరలింపులపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## ధర్మారం సలీం కుటుంబానికి కాంగ్రెస్ నేతల అండ

- **సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కృతజ్ఞతలు**

**జమ్మికుంట, మే 10(ప్రజాజ్యోతి):**

ధర్మారం గ్రామానికి చెందిన ఎండీ సలీం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల సలీం కుటుంబ పరిస్థితిని వివరిస్తూ పంపించిన వీడియో సందేశానికి స్పందించిన అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు వెంటనే PhonePe, Google Pay ద్వారా తమ వంతు సహాయం అందించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మనిషికి మనిషి తోడుగా నిలబడే గొప్ప మనసు కాంగ్రెస్ కుటుంబ సభ్యులది. మీరు అందించిన ప్రతి చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి ఎంతో పెద్ద ధైర్యాన్ని ఇస్తోంది. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఇంకా సహాయం చేయాలనుకునే వారు తమకు సాధ్యమైనంత మేరకు సహాయం అందించాలని ఆమె కోరారు. మనసున్న మనుషుల సహకారమే బాధిత కుటుంబానికి నిజమైన బలమని పేర్కొన్నారు. ఈ సహాయ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సేవా భావం మరోసారి వెలుగులోకి వచ్చిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.



## చలో హైదరాబాద్..

- **ప్రధాని నరేంద్ర మోడీ సభకు తరలి వెళ్లిన మండల బిజెపి నాయకులు..**

**ముత్తారం, మే 10 (ప్రజాజ్యోతి)**

ఆదివారం రోజు మండల బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా 9500 కోట్ల తో పలు అభివృద్ధి, కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా దేశ జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ కి మద్దతుగా మండల నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మారం శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. బీజేపీ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిరుదు గట్టయ్య, అయిత రమేష్, బొడ్డు సారయ్య, రత్నం గట్టయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




# త్రాగునీటి సమస్యపై గ్రామస్తుల ఆందోళన

**గంగాధర మే 10:(ప్రజా జ్యోతి):**

మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గుంత తవ్వి 15 రోజులు గడుస్తున్నా పైప్‌లైన్ మరమ్మతుల కాలేదని గ్రామస్తులు తెలిపారు. అధికారులు పనులను ప్రారంభించి, మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి తీవ్రత పెరిగిన ఈ సమయంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్తులు గ్రామ సభలో పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు నీటి సమస్య పరిష్కరించలేదని, పనులు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకుల తీరు పై విమర్శలు చేస్తున్నారు. తవ్విన గుంతలను అలాగే వదిలేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ మరమ్మతు పనులను పూర్తి చేసి గ్రామానికి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుంచి 17 వరకు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలు

- **ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద కార్యక్రమాల నిర్వహణ**

**మంథని, మే 10 (ప్రజాజ్యోతి):**

పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈనెల 11 నుంచి 17 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏక్లాస్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, విద్యార్థులకు అల్పాహారం కూడా అందిస్తామన్నారు. విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ అందిస్తామన్నారు. 11న ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు నిర్వహించి, పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించి, 12న ఎస్ఎస్‌సీ రీమిడియల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందిస్తూ, ఉపాధ్యాయులు ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసి హాజరు పర్యవేక్షిస్తారని అన్నారు. 13న సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యార్థుల నమోదు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చిస్తామన్నారు. 14న "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పీటీఎం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలపై చర్చిస్తామన్నారు.15న లైబ్రరీ డే సందర్భంగా పఠన కార్యక్రమాలు, కథల పోటీలు, పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో పఠన అలవాట్లు పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 16న కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు. 17న జిల్లా స్థాయిలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం నిర్వహించి ఎస్ఎస్‌సీ పరీ



క్షల్లో 540కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి రోజువారీ కార్యక్రమాల ఫోటోలు, హాజరు వివరాలు, నివేదికలను ఎంఆర్సీ మంథని కి సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దాసరి లక్ష్మి సూచించారు.

# కేషన్ పల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం..

- **నూతన డీటీఆర్ ను మండల నాయకులతో కలిసి ప్రారంభించిన చొప్పరి సదానందం..**

**ముత్తారం మే,10(ప్రజా జ్యోతి)**

మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య నెలకొన్న సందర్భంగా పరిష్కారానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ డీటీఆర్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ఆదివారం ప్రారంభించారు. కాలనీలో చాలా కాలంగా కొనసాగుతున్న లోవోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీధర్ బాబుకి తెలపడంతో ప్రత్యేక చొరవతో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా చొప్పరి సదానందం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్క తట్ల వినీత్,వార్డు సభ్యులు గుట్ల ఓంకార్, గుట్ల శంకర్, పెరుక సమ్మక్క ఎల్లయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పాశం మొగిలి, మైనారిటీ అధ్యక్షుడు కాశీమ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, కాలనీలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రి శ్రీధర్ బాబు కు,చొప్పరి సదానందంకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రేమ వ్యవహారం విషాదం

- **పెద్దపల్లి జిల్లాలో యువకుడి దారుణ హత్య కలకలం**
- **గాడిదల గండి అటవీ ప్రాంతంలో కుల్లిన మృతదేహం లభ్యం**

**మంథని, మే 10 (ప్రజాజ్యోతి):**

పెద్దపల్లి జిల్లాలో యువకుడి దారుణ హత్య స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదలగండి సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఆదివారం కుల్లిన స్థితిలో అతని మృతదేహం లభ్యమైంది. వంశీ ఏప్రిల్ 30 నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు మూడు నాలుగు రోజుల తర్వాత గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా వంశీ కాల్ డేటాను పరిశీలించిన పోలీసులు హైదరాబాద్‌కు చెందిన ఓ యువతితో అతనికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆ యువతి, ఆమె భర్తను విచారణకు తీసుకురాగా హత్యకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**ప్రేమ వ్యవహారమే హత్యకు కారణమా..?**

పోలీసుల సమాచారం ప్రకారం, వంశీ తన గ్రామానికి చెందిన ఓ యువతితో గతంలో ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. అనంతరం ఆ యువతి మరో వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య దూరం ఏర్పడింది. అయితే ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా యువతి తిరిగి గ్రామానికి రావడంతో వంశీతో మళ్లీ ఫోన్ సంభాషణలు ప్రారంభమైనట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న యువతి భర్త, ఆమె ద్వారానే వంశీని హైదరాబాద్‌కు పిలిపించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. హత్య అనంతరం మృత



దేహాన్ని మంథని సమీపంలోని గాడిదలగండి అటవీ ప్రాంతంలో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. ఘటన జరిగి దాదాపు పది రోజులు కావడంతో మృతదేహం పూర్తిగా కుల్లిన స్థితిలో లభ్యమైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జమ్మికుంట యువత ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, మే 10 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఎస్ఐ సతీష్‌ను జమ్మికుంట యువత ఘనంగా సన్మానించింది. ఇటీవల ఆయన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆదివారం యువత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ.. ఎస్ఐ సతీష్ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారని కొనియాడారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారికి మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. మిరుదొడ్డిలో కూడా ఆయన మరింత మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట యువతకు చెందిన పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, రాజకుమార్, అంబాలా అరుణ్, నాగరాజు, వెంకటేష్, ప్రకాష్ రాజ్, సంతోష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా కోరపల్లి మత్స్య సహకార సంఘం ఎన్నికలు

- **సంఘం అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్,**

**జమ్మికుంట, మే10 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా, ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్, కార్యదర్శిగా మద్దెర్ల రమేష్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కొండవేనా పోషాలు, టంగుటూరి సంజీవ్, పింగిలి సంపత్, టంగుటూరి ఉమేష్, తీగల మల్లేష్, టంగుటూరి శ్రీనివాస్‌లను ఇరు కులాల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ అరుణ జ్యోతి ఎన్నికల అధికారిగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు గ్రామస్థులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.



## భూమి ఫౌండేషన్ ఆవిష్కరణ

- **మహిళా స్వేచ్ఛ గౌరవం దిశగా అడుగులు**
- **రిటైర్డ్ హెచ్ఎం ఈర్ల శోభారాణి**

**పెద్దపల్లి ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి;**

జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి పదవ వాడు లక్ష్మీ నగర్ లో మహిళా దినోత్సవం పురస్కరించుకొని భూమి ఫౌండేషన్ ఆవిష్కరణ చేశారు. లక్ష్మీ నగర్ మహిళా సభ్యులు అంత కలిసి ప్రత్యేకమైన ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం ఈర్ల శోభారాణి, పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళల స్వేచ్ఛ, గౌరవం, ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయనున్నట్లు వారు తెలిపారు. అమ్మ లోని అంతరంగ భావాలను అనందంగా పంచుకున్నారు. ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు అండగా ఈ భూమి ఫౌండేషన్ చేయూత నిచ్చి తోడుగా ఉండడమే ఈ ఫౌండేషన్ ఉద్దేశ్యం అని శోభా రాణి తెలియజేసారు. మహిళా మూర్తులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రతి నిత్యం కృషి చేయడానికి ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించాలని ఈ సందర్భంగా వారు కోరారు. మహిళల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం మహిళలమూర్తులకు, అమ్మలందరిని శాలువాలు కప్పి గౌరవ ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఏడిఏ అంజని, గెజిటెడ్ ఉపాధ్యాయులు శోభ రాణి, జానకి, ఉపాధ్యాయురాలు విజయ రాణి, మహిజలతో పాటు లక్ష్మీ నగర్ మహిళా సభ్యులు ప్రసన్న లక్ష్మీ, రాంబాబు, ఉమాదేవి, జ్యోతి, స్వరూప, మంజులత, రజిత, లక్ష్మీ, మనోజ, జానకి దేవి, విజయరాణి, ముంతాజ్ బేగం, ఖాజాబీ, వసంత, రమ, మంజుల, పద్మ, దీప తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ స్వాధీనం

**వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.**

చందుర్తి మండల పరిధిలోని తిమ్మాపూర్ నుండి ఆశిరెడ్డిపల్లి గ్రామాల శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఓ లారీని ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతి పత్రాలు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కూతురు మహేందర్ రెడ్డికి చెందిన లారీ మట్టిని తరలిస్తూ దొరకడంతో దానిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కేసును తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

